క్లుప్తంగా

బదిలీపై వెళ్తున్న ముగ్గురు జడ్జిలకు సత్కారం



నగరంపాలెం: మూడేళ్లు సమర్థంగా విధులు నిర్వర్తించి, న్యాయమైన తీర్పులను వెలువరించారని జిల్లా జడ్జి పార్థసారథి అన్నారు. ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పొన్నూరు బుజ్జి విజయనగరం జిల్లాకు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.స్వాతి ఎస్పీఎస్ నెల్లూరు జిల్లా, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి షేక్ జియావుద్దీన్‌ను విజయవాడకు బదిలీయ్యారు. ఈ మేరకు ఆ ముగ్గురు జడ్జిలను శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని గుంటూరు బార్ అసోసియేషన్ హాల్‌లో ఘనంగా సత్కరించారు. సత్కార సభకు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బీవీ గౌరీశంకర్ అధ్యక్షత వహించగా, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజోన్నల బ్రహ్మారెడ్డి, రాజేష్, లక్ష్మి, పాలడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీసాయి కళాశాల వార్షికోత్సవం



నగరంపాలెం: ఇన్నర్‌రింగ్‌రోడ్డులోని శ్రీసాయి రాగ సంగీత కళాశాల తృతీయ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మునిపల్లె రమణి అధ్యక్షత వహించారు. శిష్యులు అన్నమయ్య కీర్తనలు, భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, లీలైట్స్ అధినేత ఉన్నం శ్రీనివాసరావులను సత్కరించారు. జి.నాగసాయి, పి.వి.రమణ, టి.ఈశ్వర్ వాయిద్య సహకారం అందించారు. పమిడికుమార్ శేఖర్ వ్యాఖ్యతగా వ్యవహరించారు.

విద్యార్థులకు విద్యా ప్రగతి పత్రాలు అందజేత

గుంటూరు ఎడ్యుకేషన్: పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు విద్యా ప్రగతి పత్రాలను అందజేసినట్లు జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎండీ మున్ను తెలిపారు. శనివారం సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలకు సంబంధించిన వార్షిక ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ పర్యవేక్షించారు.

కొనసాగుతున్న అంతర్జాతీయ నృత్య వేడుకలు



నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలోని అన్నమయ్య కళావేదికపై శనివారం అంతర్జాతీయ నృత్య దినోత్సవాలు కొనసాగాయి. శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలను నూతలపాటి తిరుపతయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. పలు రాష్ట్రాల నృత్య కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.

ప్రముఖ ఆంధ్ర నాట్య కళాకారుడు సంజయ్ వాడపల్లిని అక్కిరాజు మనీప్రియ స్మారక సాత్రాజితి పురస్కారంతో, భరత నాట్య కళాకారుడు మొన్ జిత్‌షా(కలకత్తా), కూచిపూడి నృత్య కళాకారిణి మధువతి కులకర్ణి (బెంగళూరు)లను యువ కళారత్న పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రముఖ కవి, చిత్రకారుడు అక్కిరాజు శ్రీహరిబాబు, సంస్థ కార్యదర్శి డాక్టర్ కాజా వెంకటసుబ్రహ్మణ్యం, కోశాధికారి వెంకటగిరి నాగలక్ష్మి, ఎరగ్రుంట ప్రశాంతి పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

- వక్ఫ్‌బోర్డు ఆస్తులు రీసర్వే చేశాం
- ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం పెంచాం
- హజ్ యాత్రకు సాయం చేసిన వ్యక్తి జగనన్న
- ముస్లిం ద్రోహి చంద్రబాబు.. రిజర్వేషన్లు తొలగించే కుట్ర
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 400 మంది వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో మంత్రి విడదల రజిని

పట్నంబజారు: ముస్లింల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు శ్యామలానగర్ రెండో లైనులోని ఆమె నివాసంలో శనివారం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ కమిటీ సభ్యులు కలసి, వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా 400 మంది ముస్లింలు పార్టీలో చేరారు. పార్టీ నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకుడు గులాంరసూల్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో మరెవరికీ సాధ్యం కాని విధంగా కృషి చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన అన్ని అంశాలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులతో పాటు ముస్లిం మైనారిటీల ఆస్తుల రీసర్వే, పరిరక్షణకు తమ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందని వెల్లడించారు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం అందించామని, ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజమ్‌లకు రూ.5వేలు గౌరవవేతనాన్ని మంజూరు చేసిన మనసున్న ప్రభుత్వం తమదని వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించకపోయినా సరే.. డెప్యూటీ సీఎం పదవితోపాటు మండలిలో డెప్యూటీ చైర్‌పర్సన్ పదవులను ముస్లింలకే అందించిన ఘనత తమ నాయకుడు జగనన్నదే అని తెలిపారు. రెండో అధికార భాషగా ఉర్దూను ప్రకటించామని చెప్పారు. హజ్ యాత్రకు విజయవాడ నుంచే వెళ్లేలా ఎంబార్కేషన్ పాయింట్‌ను ఏర్పాటుచేశామని చెప్పారు. ఏపీ మైనారిటీస్ కాంపొనెంట్ చట్టాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. ముస్లింల ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి కేటాయిస్తామని ఇప్పటికే ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పారని తెలిపారు. ఇంత చేస్తున్న జగనన్నకు ముస్లింలంతా అండగా ఉన్నారని చెప్పారు.

చంద్రబాబు ముస్లింల ద్రోహి

ముస్లింల ద్రోహి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అని మంత్రి రజిని విమర్శించారు. ముస్లింల అభ్యున్నతికి ఏమీ చేయలేని బాబు, ఇప్పుడు వారి రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పార్టీ నర్సరావుపేట నియోజకవర్గ పరిశీలకులు గులాం రసూల్ మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా చంద్రబాబునాయుడు దాటవేత ధోరణి ప్రదర్శించారని, ముస్లిం సమాజం మొత్తం ఆయన నైజాన్ని వ్యతిరేకిస్తోందని వెల్లడించారు. చంద్రబాబునాయుడుకు వచ్చే ఎన్నికల్లో ముస్లింలే బుద్ధి చెబుతారన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ చెందిన గుంటూరు జిల్లా సెక్రటరీ లియాజ్‌ఖాన్, పట్టణ యూత్ ప్రెసిడెంట్ షేక్ షబ్బీర్, పశ్చిమ యూత్ ప్రెసిడెంట్ జియాఉర్‌హక్, పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ షేక్ నూరి, జిల్లా వైస్ సెక్రటరీ షేక్ ఫజల్, టౌన్ వర్కర్స్ ప్రెసిడెంట్ షేక్ కరిముల్లా, టౌన్ జనరల్ సెక్రెటరీ రెహ్మతుల్లా, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ గౌస్, పశ్చిమ మహిళా అధ్యక్షురాలు నస్రత్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఫర్హాన్, కోశాధికారి షేక్ షరీఫ్, సంయుక్త కార్యదర్శి షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, సహాయ కార్యదర్శి షేక్ ముస్తఫా, టౌన్ వర్కర్ సభ్యులు షేక్ ఖాజా, షేక్ హన్ను, షేక్ షబ్బీర్, సమీర్, టౌన్ యూత్ సభ్యులు ఇర్ఫాన్, వసీమ్, అయూబ్, ఆరిఫ్ మహిళా కార్యదర్శులు, ఫర్హత్, సమీనా తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

ప్రజలు సంతోషంగా ఉంటే.. అది జగనన్న ప్రభుత్వం

- మేలు చేసిన జగనన్నను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- జనసేన, టీడీపీ నుంచి 100 మంది వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో మంత్రి విడదల రజిని

పట్నంబజారు: ప్రజలు సంతోషంగా ఉంటే.. అది జగనన్న పాలన అని, దౌర్జన్యాలు, అరాచకాలతో ప్రజలు కష్టాలు పడుతుంటే.. అది చంద్రబాబునాయుడు ప్రభుత్వమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. జనసేన పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి శనివారం వంద మందికి పైగా కార్యకర్తలు చేరారు. వీరంతా శ్యామలానగర్‌లోని మంత్రి నివాసానికి చేరుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ టీడీపీ, జనసేనల అనైతిక పొత్తులను, కపట వాగ్దానాలను ప్రజలు విశ్వసించడం లేదని ధ్వజమెత్తారు. ఎప్పుడూ ఒకే మాట మీద నిలబడే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటలపైనే ప్రజలకు నమ్మకం ఉందన్నారు. టీడీపీ, జనసేన పార్టీ అధినేతల పొంతన లేని మాటలకు విసుగు చెందిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారని తెలిపారు.

జనసేనపై భ్రమలు వీడాయి : వీరిశెట్టి సుబ్బారావు

ఇటీవల జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన రాష్ట్ర నాయకుడు వీరిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌పై కాపు సామాజిక వర్గంలో ఉన్న భ్రమలు వీడుతున్నాయని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా తనతో పాటు అనేకమంది జనసేన నాయకులు ఇప్పటికే ఆ పార్టీని వీడారని, రానున్న కొద్దిరోజుల్లో ఇంకా పలువురు ప్రముఖ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పనున్నారన్నారు. తొలుత వీరిశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో 21వ డివిజన్‌కు చెందిన జనసేన వీరమహిళా నాయకురాలు పసుపులేటి స్వర్ణలతతో పాటు మహిళా నాయకులు స్వాతి, రాణి, కొండమ్మ, రమణమ్మ, 25వ డివిజన్‌కు చెందిన తెలుగు యువత నాయకులు జానీ, ఉదయ్, సురేష్, ప్రేమ్, గురవయ్య, నాగేశ్వరరావు, ఏసుబాబు, శ్రీను వంద మంది వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో తోట చిన్ని, ఎస్సీ సెల్ నాయకులు అంత్రాజు రఘు, కరిముల్లా, అశోక్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి రజిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

విశ్వసనీయతే జగనన్న ఆయుధం

- చెప్పాడంటే..చేస్తాడంతే అనేదే జగనన్నపై ప్రజల నమ్మకం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- 36, 28 డివిజన్లలో మనతో మన రజినమ్మ కార్యక్రమం
- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యే గిరిధర్

పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను కచ్చితంగా చేయగలిగిన వాగ్దానాలే ఇస్తారని, చెప్పినవి ఎన్ని అడ్డంకులు వచ్చినా చేసి తీరుతారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 36, 28 డివిజన్‌ల పరిధిలోని శ్యామలానగర్, హౌసింగ్‌బోర్డు ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన మనతో మన రజినమ్మ కార్యక్రంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ గత ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసి జగనన్న తన విశ్వసనీయత చాటుకున్నారని తెలిపారు.

బాబును ఎవరూ నమ్మరు..

విశ్వసనీయత లేని చంద్రబాబు, పవన్‌లు ఎన్ని వాగ్దానాలు చేసినా, ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా ప్రజలెవరూ నమ్మబోరని ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ స్పష్టం చేశారు. జగనన్నకు మోసపు మాటలు చెప్పడం చేతకాదని తెలిపారు. తొలుత ఆమె 36వ డివిజన్ పరిధిలోని శ్యామలానగర్‌లో పర్యటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉడుముల లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు దుగ్గెంపూడి వెంకట్రామిరెడ్డి, ఉడుముల అప్పిరెడ్డి, షేక్ మియా సాహెబ్, ఇమామ్, వీరాస్వామి, మస్తాన్ వలి, పండు, పొగర్తి కృష్ణ, అంజినాయక్, మహంకాళి బాలయ్య, విజయ్, రాములు, హరి, సుభాని, ఇమాం, దాసు, నరసయ్య, లాజరు, రాజు పాల్గొన్నారు. 28వ డివిజన్‌లో వెంకటరమణ కాలనీ, సంతోష్ నగర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్, నర్సిరెడ్డి, రమణారెడ్డి, వినోద్, జానేశ్వరరావు, సాల్మన్, సాంబశివరావు, సదా, శివారెడ్డి, ధనుంజయరెడ్డి, సుబ్బాయమ్మ, రమాదేవి, పార్వతి, రాధ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు వినియోగించుకోవాలి

నెహ్రూనగర్: గుంటూరు జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించబడిన శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి మే ఒకటో తేదీ వరకు ఎన్నికల కమిషన్ గడువు పొడిగించిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అదర్ పోలింగ్ ఆఫీసర్స్ (ఓపీఓ)గా ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీలు, కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను మే ఒకటో తేదీ వరకు దరఖాస్తు చేసుకునేలా గడువు పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని ఎలక్షన్ సెల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్‌లో ఫారం-12(2 కాపీలు) అందించాలని తెలిపారు. ఫారం-12తో పాటుగా ఓటర్ ఎపిక్ కార్డ్ కాపీ, డ్యూటీ ఆర్డర్ కాపి, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో ఉంటారన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశం

గుంటూరు మెడికల్: ఆర్ఎంపీ, పీఎంపీ కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం శనివారం స్థానిక జాకీర్ హుస్సేన్‌నగర్‌లో నిర్వహించారు. సమావేశంలో బీజేపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ స్పెషాలిటీ నిపుణురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి, టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యతో పాటు విలువలు అలవర్చాలి

విశ్రాంత జిల్లా న్యాయమూర్తి వెంకట రమణ రాయలు



గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థి దశలోనే విద్యతో పాటు విలువలు అలవర్చాలని విశ్రాంత జిల్లా న్యాయమూర్తి పి.వెంకట రమణ రాయలు పేర్కొన్నారు. కలెక్టర్ బంగ్లారోడ్డులోని భారతీయ విద్యాభవన్ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట రమణ రాయలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలని కోరారు. విద్యార్థులు సంప్రదాయ నృత్య, నాట్య, నాటక ప్రదర్శనలతో పాటు ఏకపాత్రాభినయం, సంగీత వాయిద్యాలతో తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి పీఆర్కే గోపాలరావు, కోశాధికారి మాజేటి ప్రసాద్, ప్రిన్సిపాల్ హేమాంబ, హెచ్ఎం ఉషశ్రీ పాల్గొన్నారు.